
# మోడరన్ ఆర్ట్

## గన్ను కృష్ణమూర్తి




ప్రపంచాన్ని గడగడలాడించిన హిట్లర్ నా కాళ్ల క్రింద అచేతనంగా పడి ఉన్నాడు. ముస్సోలినీ ముక్కలు, ముక్కలై మూలని రోదిస్తున్నాడు. ప్రపంచాన్ని జయించాలని చూసిన అలెగ్జాండరు ముడుచుక్కూచున్నాడు. కుర్చీ రక్తాన్ని కక్కుతోంది. టేబిల్ క్రింది ఒలికిపోయిన రంగులు! కలగలిసిన రంగులు! అన్ని రంగుల్నీ కలుపుకొని, మసిబారిన రంగు!

ఏమిటీ వింత! నా గదినింత చిందరవందరగా, ఆర్టిస్టిగ్గా పాడు జేసిందెవరు? నా చిత్రాలను చిత్ర హింసలు పెట్టిందెవరు?

ఇదెక్కడిది? ఈ టేబిల్‌పై రంగుల్ని అద్దుకున్న కాగితం! ఏమిటీ అర్థం కాని గీతలు? వలయాలు! రంగుల ముద్దలు! ఎవరు గీశారీ మోడరన్ ఆర్ట్!

వేయి పడగలు విచ్చుకున్నట్లు, వేయి బుడగలు పగిలిపోతున్నట్లు, ప్రపంచాన్ని కాగితంపై అచ్చొత్తినట్లు! ఏ కళాకారుడు గది ప్రవేశం. (ఛీ! ఛీ! దుష్ట సమాసం కదూ!) గదిలోకి చొచ్చాడో! (చచ్చాడో!)

అచ్చు తెనుగైనా వచ్చి చావదు! లిట్రేచరైనా చదువుకున్నవాన్ని కాదు. దుష్ట సమాజంలో జీవిస్తూ, దుష్ట సమాసాలతో..... (మళ్లీ అసంపూర్ణ భావం!)

ఇంతకూ ఎవరు గీశారీ చిత్రాన్ని! ఏ అప్సరస భామామణి, ఏ కలికిమిటారి, ఏ చంచలాక్షి, విశాల వక్షి.... ఏ ఘడియలో నా గదిని ప్రవేశించిందో! తన లేత లేత బెండకాయల వ్రేళ్లతో...... (ఛీ! ఛీ!) క్రొంజిగురు వ్రేళ్లతో, సున్నితంగా, సుతారంగా, ఈ చిత్రాన్ని చిత్రించిందో!.... అర్థం కాకుండా ఉంది

ఎంత గొప్ప కళా ఖండం! సమాజానికి అద్దం పట్టినట్లు! పగిలే తలలు! గిలగిల కొట్టుకొంటోన్న మొండాలు! చిట్లి పడిన గాజులు! నాట్యం చేస్తోన్న దండం! ఆ దండానికి దండమిడే చేతులు! గాజుల్లో దూరిన రివాల్వర్! పెరికిన కనుగ్రుడ్లు! తెగి పడిన రొమ్ములు!

ఓహ్! ఇవేమిటి? అర్ధాంతరపు చావులా? హత్యలా? ఆత్మ హత్యలా?.. కిరసనాయిల్లో మండుతో శలభాలా?.... మరిక్కడ?! పోస్ట్ మార్టం గావించబడుతోన్న దేశం!... అమోఘం!.... అద్భుతం! భావ గంభీరంగా, గంభీర భావంగా (ఛీ ఛీ!) ఎవరు గీశారీ చిత్రాన్ని? ఏ పికాసోనో, ఏ లియొనార్డోనో, ఏ అరపేల్, ఏ రవి వర్మనో మళ్లీ దిగి రాలేదు కదా!

మెదడు చించుకుంటోన్న మేధావులు! ఛోర్కుల్తో, కత్తులు కటార్లతో, ఆడపడుచును నంజుకు తింటోన్న దేవతామూర్తులు!... వ్రేలి ముద్రలు!.... ఇదేమిటి, కబంధ రాక్షసునిలా తలపై చేతుల్తో సర్వాన్నీ స్వాహా చేస్తున్న రాక్షసులు! కాదు కాదు వరపుత్రులు!

ఇవేమిటి ఈ సంకెళ్లు! కళ్లకూ, కాళ్లకూ, చేతులకు, కంఠానికీ, తలకూ! సంకెళ్లు! ... ఇవేమిటి ఇక్కడ? అంపం పళ్లాలా? రాక్షసి కోరలా? ..

# ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

## ఎస్. ఆర్. – సాలూరు

కీడెంచి మేలెంచమన్నారు- పెద్దలు. కాని మీరు కీడు ఎంచడమే తప్ప మేలు ఎప్పుడూ ఎంచలేదు- దానికి కారణం శ్రీశ్రీ గారంటే వ్యక్తిగతంగా మీకు పడదంటాను- కామెంట్?

★ బోడి గుండుకీ మోకాలికీ ముడి వేస్తే ఎలాగయ్యా శంకరరెడ్డీ;- నేను సామాజికంగానూ, వ్యక్తిగతంగానూ నైతిక విలువలు ఒకేలా వుండాలని నమ్మే వ్యక్తిని. ఇవు కీడే ఎంచడం ఎలా అవుతుంది?

## బి. కె. – పెదబొజ్జారియ ?

భార్యాభర్తల మధ్య రహస్యాలుంటాయా?

★ న్యాయానికి వుండకూడదు మరి! కాని భర్త సంపాదన ఎంతో తెలియని భార్యలున్నారని విన్నప్పుడు 'వుంటాయి కాబోలు' అనుకుంటున్నాను!

## జి. ఎల్. బి. – ఖర్గపూరు

నా పై అభిమానం వుంటే మీరు తప్పకుండా మీ ఫోటో పంపిస్తారు.

★ నీ మీద ఎంతో అభిమానం వుంది సోదరీ, అందుకే దయతలచి ఫోటో పంపడం లేదు!

## బి.పి.ఆర్.–కృష్ణాసిమెంట్‌వర్క్స్

సృష్టికి మూలం స్త్రీ- సర్వానర్థాలకు మూలం స్త్రీ. ఏది నిజం ?

★ మీకు రెండూ నిజం అని నమ్మాలని వుంది. కాని భేషజం అడ్డొస్తోంది. పోనీ- సర్వానర్థాలకి మూలం స్త్రీ అనే నమ్మండి- అంత మాత్రాన సృష్టి ఆగిపోదని మీకూ తెలుసు కదా!

## జి. వి. కె. ఆర్. – సికింద్రాబాదు

ప్రశాంతత...... దేన్ని సూచిస్తుంది?

★ ఎప్పుడూ అది అమాయకత్వానికి- సూచన అనుకోకూడదు సమండీ?

## పి. ఎస్. ఆర్. – హైదరాబాదు

పంజాబులోని సైనిక చర్య అంతా మెచ్చుకుంటూంటే మన ముఖ్యమంత్రి నిరసిస్తున్నారు. ప్రత్యేకత సంతరించుకోడానికా?

★ కాదు. ఇందిరని సపోర్టు చేస్తున్నారనుకుంటారేమోనన్న- ఉద్దేశ్యంతో అయి వుంటుంది!

## హెచ్. కె. పి. – విజయనగరం

మనిషి తన స్వశక్తి మీద ఆధారపడవచ్చునా? లేక దేవుడున్నాడని దేవునిపై ఆధారపడాలా? దేవుడిని విశ్వసించకుండా మనిషి కేవలం తన యిష్టానుసారంగా ప్రవర్తిస్తే- చెడు జరుగుతుందా? మీ అభిప్రాయం ఏమిటి?

★ స్వశక్తికి గట్టి దన్ను యిచ్చేదే- విశ్వాసం- దాన్నే దేవుడిపై నమ్మకం అని కూడా అనవచ్చు. స్వశక్తి మీదే ఆధారపడినా- నిరుత్సాహం ఎదురైతే బ్లేమ్ చేయడానికి దేవుడేనా వుంటాడనుకుంటే- బాగుంటుంది కద- ఎవర్నంటే ఎవరు పడతారు?!

## ఎస్. వి. ఆర్. – గుడివాడ

27-7-84 పత్రికలో నా ప్రశ్నకు మీరు నన్ను తీవ్రంగా దుయ్యాపట్టారు. ఏం? నేను మరో వీరేశలింగం కాకూడదా? ఊ క్విక్, నాకు సమాధానం కావాలి.

★ వీరేశలింగం అయే లక్షణాలుంటే యీ ప్రశ్న వచ్చేది కాదు భాయీ. ఎందు కంత విసుగు?!

## సి. సిహెచ్. – రాయగడ

మీరు ఇతరులు రాసిన నవలలు చదువుతారా? యండమూరి వీరేంద్రనాథ్‌పై మీ అభిప్రాయం?

★ నేను ఎక్కువగా ఆంగ్ల సాహిత్యం చదువుతాను. అందులోనూ చరిత్రకు, జీవిత చరిత్రలకు సంబంధించినవి. స్త్రీల విషయాలకు సంబంధించినవి, సాంఘికశాస్త్రపరమైనవి ఎక్కువగా యిష్టపడి చదువుతాను. పత్రికలన్నీ తిరగేస్తాను. ఏనీతాదేవి, లత రాసినవేనా చదువుతాను. ఇక వీరేంద్రనాథ్- కుర్రాడు. షాక్ చేసి జనం రియాక్షన్ చూసి నవ్వుకుంటున్నాడనిపిస్తుంది. అతను రాసిన కుక్క నాకు నచ్చింది. మిగిలినవి చదవడానికి నాకు భయం- అసలే హార్ట్ వీక్!! □

---

క్రౌర్యానికి సంకేతాలా?

ఎవరు గీశారీ చిత్ర విచిత్ర చిత్ర రాజాన్ని చిత్రాతి చిత్రంగా! (ఛీ! ఇదేమిటి రావణాసురుడి డైలాగుల్లా! డైలాగుల్లా!)

ఆ మూలకి విరిగిపడిన బ్రష్షు! గది మధ్య చిరిగిన కాన్వాసు! పోతే పోయింది! చిరిగితే చిరిగింది! నలిగితే నలిగాడు హిట్లర్ నా కాళ్ళ క్రింద!... ఎందరు మట్టిలో కలిసిపోలేదు ఈ భూప్రపంచంలో! ఎన్ని వెంట్రుకలు రాలిపోలేదు ఈ తలలోంచి!. .. ఎన్ని యుగాలు బుడగల్లా ఈ కాల ప్రవాహంలో ప్రేలిపోలేదు!, ఐనా సృష్టి ఆగిపోయిందా?... ఇంతకూ ఈ కళాఖండాన్ని, మాస్టర్‌పీసుని, బీరకాయ పీచుని (ఛీ ఛీ!) అద్భుతంగా ఎవరు చిత్రించి వెళ్లారు ?

ఇటు శిఖరాలు! అటు లోయలు! అటు ప్రక్కన అగాధాలు! ఆ ప్రక్కన రాచబాటలు!...... నిచ్చెనలు! పాములు!.... ఎంతచూసినా చూడాలనిపిస్తోంది!

ఎవరిదీ అభయ హస్తం?... పాము పడగలా విచ్చుకుందే!...... ఎవరిదా కంఠం?... ఏమిటా శాసిస్తున్న తీరు!... ఎవరా పాప?.... ఏమిటా ఏడుపు?... మధ్య మధ్య వెక్కిళ్ళు?... విచిత్రంగా ఉందే! .. చిత్రంగా గద్దిస్తోందా?... రోదిస్తోందా? ఇది కలా? నిజమా?

కాదు. ఇది చిత్రం పని కాదు. బయట ఎవరో గొడవ పడుతున్నట్టున్నారు. నా 'మూడ్'ని చెడగొట్టారు! తాదాత్మ్యతని భంగం చేసారు!.... నన్ను సమాధిలోంచి బయటికి లాగారు.

గదిలోంచి బయటపడ్డాను. వంటింట్లో మరో కళాఖండం! రంగుల్లో మునిగిన పాప! చేతిలో విరిగిన బ్రష్షు తాలూకు మరో ముక్క! మోడరన్ ఆర్ట్‌లా ఉంది! వెక్కి వెక్కి ఏడుస్తోంది! వెనక అట్ల కాడతో నా శ్రీమతి!... నన్ను చూచి పరుగెత్తుకొచ్చింది నా పాప! నా కాళ్ళను వాటేసుకుంది. అమితానందంతో గాలిలోకెగరేసి అందుకున్నాను. అందిన చోటల్లా ముద్దెట్టుకున్నాను రంగులకు వెరవకుండా! హృదయానికి హత్తుకున్నాను ఆ సజీవ చిత్రాన్ని! కాదు కాదు 'ద గ్రేట్ మోడరన్ ఆర్టిస్టుని!' □